2642. (16) [2/810-అపరిశోధితం]

దారమి, అబూ దావూద్, ఈ 'హదీసు'ను, నాజియహ్ అస్లమి ద్వారా ఉల్లేఖించారు.

٢٦٤٣ - [ ١٧ ] ( صحيح ) (٢/٨١٠)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ قُرْطٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه و سلم قَالَ: "إِنَّ أَعْظَمَ الْأَيَّامِ عِنْدَ اللهِ يَوْمَ النَّحْرِثُمَّ يَوْمُ الْقَرِّ". قَالَ ثَوْرٌ: وَ هُوَ الْيَوْمُ الثَّانِيْ. قَالَ: وَقُرِّبَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بَدَنَاتٌ خَمْسٌ أَوْ سِتٌّ فَطَفِقْنَ يَزْدَلِفْنَ إِلَيْهِ بِأَيَّتِهِنَّ يَبْدَأُ قَالَ: فَلَمَّا وَجَبَتْ جُنُوْبُهَا. قَالَ فَتَكَلَّمَ بِكَلِمَةٍ خَفِيَّةٍ لَمْ أَفْهَمْهَا فَقُلْتُ: مَا قَالَ؟ قَالَ: "مَنْ شَاءَ اقْتَطَعَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَذُكِرَ حَدِيْثَا ابْنِ عَبَّاسٍ وَجَابِرٍ فِيْ بَابِ الْأَضْحِيَةِ.

2643. (17) [2/810-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ ఖు'ర్త్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ వద్ద దినాల్లోకెల్లా జి'ల్'హిజ్జహ్ 10వ తేదీ ఖుర్బానీ దినం అన్నిటికంటే గొప్పదినం. ఆ తరువాత ఖర్ దినం. ఉల్లేఖనకర్త సౌ'రీ, ఖర్ అంటే ఖుర్బానీ రెండవ దినం అంటే 11వ తేదీ,' అని అన్నారు. ఉల్లేఖనకర్త కథనం: ప్రవక్త (స) ముందుకు ఖుర్బానీ చేయటానికి 5 లేక 6 ఒంటెలు రప్పించ బడ్డాయి. ఈ ఒంటెలు వాటంతటఅవే ప్రవక్త (స)కు దగ్గర రాసాగాయి. అన్నిటికంటే ముందు దేన్ని జి'బహ్ చేయాలో తెలియలేదు. ప్రతి ఒంటె ప్రవక్త (స) ముందు తనను జి'బహ్ చేయాలనే కోరుకుంటుంది. ఉల్లేఖనకర్త కథనం: న'హ్ర్ చేసిన తర్వాత ఈ ఒంటెలు పడిపోగానే ప్రవక్త (స) మెల్లగా ఏదో అన్నారు, అది నాకు అర్థం కాలేదు. దగ్గరున్న వ్యక్తితో ప్రవక్త (స) ఏమన్నారని అడిగాను. దానికి ఆ వ్యక్తి ప్రవక్త (స),'ఈ జంతువుల మాంసం నుండి ఎవరికి ఎంత కావాలో కోసుకోండి' అని అన్నారని చెప్పాడు. (అబూ దావూద్)

## మూడవ విభాగం الفَصْلُ الثَّالِث

٢٦٤٤ - [ ١٨ ] ( متفق عليه ) (٢/٨١٠)

عَنْ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "مَنْ ضَحَّى مِنْكُمْ فَلَا يُصْبِحَنَّ بَعْدَ ثَالِثَةٍ وَفِيْ بَيْتِهِ مِنْهُ شَيْءٌ". فَلَمَّا كَانَ الْعَامُ الْمُقْبِلُ قَالُوْا: يَا رَسُوْلَ اللهِ نَفْعَلُ كَمَا فَعَلْنَا الْعَامَ الْمَاضِيَ؟ قَالَ: "كُلُوْا وَأَطْعِمُوْا وَادَّخِرُوْا فَإِنَّ ذَلِكَ الْعَامَ كَانَ بِالنَّاسِ جُهْدٌ فَأَرَدْتُّ أَنْ تُعِيْنُوْا فِيْهِمْ".

2644. (18) [2/810-ఏకీభవితం]

సలమహ్ బిన్ అక్వ'అ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా ఖుర్బానీ చేస్తే, తన ఖుర్బానీ మాంసం నుండి మూడు రోజులకు మించి తన ఇంట్లో ఉంచరాదు. అంటే ప్రజల్లో పంచివేయాలి. మరో సంవత్సరం వచ్చింది. అప్పుడు ప్రజలు ప్రవక్త (స)ను, 'ఈ సంవ్సరం కూడా మేము ఆవిధంగానే అంటే గత సంవత్సరం చేసినట్లు చేయాలా?' అంటే ఖుర్బానీ మాంసాన్ని మూడు రోజులకు మించి ఉంచ కూడదా?' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) 'మీరు తినండి, తినిపించండి, ఆహార సామాగ్రిగా చేసి ఉంచు కోండి. ఎందుకంటే గత సంవత్సరం ప్రజలు కరవు కాట కాలకు గురయ్యారు. అందువల్ల మీరు మాంసాన్నంతా ప్రజల్లో పంచివేసి ఈ విధంగా వారికి సహాయం చేయడం సబబుగా ఉంటుందని భావించాను.' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٤٥ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٢/٨١٠)

وَعَنْ نُبَيْشَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّا كُنَّا نَهَيْنَاكُمْ عَنْ لُحُوْمِهَا أَنْ تَأْكُلُوْهَا فَوْقَ ثَلَاثٍ لِكَيْ تَسَعَكُمْ. جَاءَ اللهُ بِالسَّعَةِ فَكُلُوْا وَادَّخِرُوْا وَأْتَجِرُوْا. أَلَا وَإِنَّ هَذِهِ الْأَيَّامَ أَيَّامُ أَكْلٍ وَّشَرْبٍ وَذِكْرِ اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2645. (19) [2/810-అపరిశోధితం]

నుబైషహ్ (ర) కథనం: ప్రవక్త (స) "గత సంవత్సరం నేను మూడు రోజులకు మించి ఖుర్బానీ మాంసాన్ని తినటాన్ని నిషేధించాను. దానికి కారణం మాంసం ద్వారా పేదలకు సహాయం జరుగుతుందని. ఇప్పుడు అల్లాహ్ (త) ఆ కష్టాన్ని, ఆందోళనను దూరంచేసాడు. ఇప్పుడు ఒకవేళ మీరు కోరితే మూడు రోజులకు మించి ఉంచండి, దానధర్మాలు చేయండి. ఎందుకంటే ఈ ఖుర్బానీ దినాలు తినే, త్రాగే, దైవాన్ని స్మరించే దినాలు." అని అన్నారు. (అబూ దావూద్)

=====

## ٨- بَابُ الْحَلقِ

## 8. తల గొరిగించుకోవటం

ఖుర్బానీ చేసిన తరువాత ఇ'హ్రామ్ తొలగించడానికి తల వెంట్రుకలు గీయించటం లేదా కత్తిరించటం తప్పనిసరి. దీని సాంప్రదాయపద్ధతి ఏమిటంటే ఖిబ్లా వైపు తిరిగి కూర్చోవాలి. తన కుడి

వైపు నుండి తల వెంట్రుకలను గీయించటం లేదా కత్తిరించటం ప్రారంభించాలి. తల వెంట్రుకలు గీయించటాన్ని 'హలఖ్ అంటారు, కత్తిరించటాన్ని ఖ'స్ర్ అంటారు. ఈ రెండూ ధర్మసమ్మతమే. కాని గీయించటమే ఉత్తమం. ఖుర్ఆన్‌లో అల్లాహ్ (త) **ఆదేశం**,''..అల్లాహ్‌కోరితే, మీరుతప్పక శాంతియుతంగా మీ తలలను పూర్తిగా గొరిగించు కొని లేదా తల వెంట్రు కలను కత్తిరించుకొని, మస్జిద్ అల్ 'హరామ్ లోకి భయపడకుండా ప్రవేశించేవారు...''(అల్ ఫ'త్హ్, **48:27**)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦٤٦ - [ ١ ] ( متفق عليه ) (٨١٢/٢)

عَنِ ابْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم حَلَقَ رَأْسَهُ فِيْ حَجَّةِ الْوَدَاعِ وَأُنَاسٌ مِّنْ أَصْحَابِهِ وَقَصَّرَ بَعْضُهُمْ.

2646. (1) [2/812-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇంకా అతని(స) అనుచరుల్లోని కొందరు 'హజ్జతుల్ విదాలో తలగీయించారు. మరి కొందరు తల వెంట్రుకలు కత్తిరించు కున్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٤٧ - [ ٢ ] ( متفق عليه ) (٨١٢/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ لِيْ مُعَاوِيَةُ: إِنِّيْ قَصَّرْتُ مِنْ رَأْسِ النَّبِيِّ صلى الله عليه وسلم عِنْدَ الْمَرْوَةِ بِمِشْقَصٍ.

2647. (2) [2/812-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: నాతో ము'ఆ వియహ్ (ర) ఇలా అన్నారు, ''నేను ప్రవక్త (స) తలవెంట్రుకలను బాణం ముందు భాగం ద్వారా మర్వా కొండపై కత్తిరించాను.[60] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٤٨ - [ ٣ ] ( متفق عليه ) (٨١٢/٢)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ فِيْ حَجَّةِ الْوَدَاعِ: "اَللّٰهُمَّ ارْحَمِ الْمُحَلِّقِيْنَ". قَالُوْا: وَالْمُقَصِّرِيْنَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "اللّٰهُمَّ ارْحَمِ الْمُحَلِّقِيْنَ". قَالُوْا: وَالْمُقَصِّرِيْنَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "وَالْمُقَصِّرِيْنَ". متفق عليه.

2648. (3) [2/812-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) 'హజ్జతుల్ విదా'లో, ''ఓ అల్లాహ్! తలగీయించుకున్న వారిని కరుణించు.'' అని ప్రార్థించారు. అప్పుడు ప్రజలు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా, కత్తిరించుకున్న వారిని గురించి కూడా ప్రార్థించండి,' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త(స) 'ఓ అల్లాహ్! తల గీయించుకున్న వారిని కరుణించు,' అని ప్రార్థించారు. మరల ప్రజలు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా, కత్తిరించుకున్న వారిని గురించి కూడా ప్రార్థించండి,' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) 'ఓ అల్లాహ్! కత్తిరించుకున్న వారిని కూడా కరుణించు' అని ప్రార్థించారు .[61](బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٤٩ - [ ٤ ] ( صحيح ) (٨١٢/٢)

وَعَنْ يَحْيَى بْنِ الْحُصَيْنِ عَنْ جَدَّتِهِ أَنَّهَا سَمِعَتِ النَّبِيَّ صلى الله عليه وسلم فِيْ حَجَّةِ الْوَدَاعِ دَعَا لِلْمُحَلِّقِيْنَ ثَلَاثًا وَلِلْمُقَصِّرِيْنَ مَرَّةً وَّاحِدَةً. رَوَاهُ مُسْلِمٌ.

2649. (4) [2/812-దృఢం]

య'హ్‌యా బిన్ 'హు'సైన్ తన నానమ్మ ద్వారా ఉల్లేఖిస్తున్నారు: అతని నానమ్మ 'హజ్జతుల్ విదాలో ప్రవక్త (స) తల గీయించుకునేవారి కొరకు మూడు సార్లు, కత్తిరించు కునేవారి కొరకు ఒకసారి దు'ఆ చేసినట్లు విన్నారు.[62] (ముస్లిమ్)

60) వివరణ-2647: ము'ఆవియహ్ ప్రవక్త (స) తలవెంట్రు కలను ఒక 'ఉమ్రహ్‌లో కత్తిరించారు. అయితే ప్రవక్త (స) తల వెంట్రు కలను హజ్జతుల్ విదా'అలో గీయించటం ఇబ్నె 'ఉమర్ 'హదీసు' ద్వారా తెలిసిన విషయమే. ముందు కూడా రాబోతుంది.

61) వివరణ-2648: తలగీయించుకునేవారి కొరకు, ప్రవక్త (స) రెండుసార్లు కారుణ్యం కొరకు దు'ఆ చేసారు. కత్తిరించు కునే వారి కొరకు ఒకసారి దు'ఆ చేసారు. దీనివల్ల తలగీయించటం ఉత్తమమని తెలిసింది. కత్తిరించుకోవటం కూడా ధర్మసమ్మతమే. 'హజ్‌లో తలవెంట్రుకలను గీయించటం లేదా కత్తిరించటం తప్పనిసరి విధి. అయితే స్త్రీలు కత్తిరించుకుంటే సరిపోతుంది. గీయించుకునే అవసరం లేదు. ఒకవేళ గీయించుకున్నా ఆమె విధి పూర్తవుతుంది కాని ప్రవక్త సాంప్రదాయానికి విరుద్ధం అవుతుంది.

62) వివరణ-2649: ఇంతకుముందు 'హదీసు'లో ప్రవక్త (స) తల గీయించుకునేవారి కొరకు రెండుసార్లు, కత్తిరించుకునే వారి కొరకు ఒకసారి దు'ఆ చేసారని ఉంది. అయితే ఈ 'హదీసు'లో గీయించుకునేవారి కొరకు 3 సార్లు దు'ఆ చేసారని ఉంది. ఇవి వేర్వేరు సభలలో జరిగిన సంఘటనలు. ఎవరు ఏ విధంగా వింటే ఆవిధంగా ఉల్లేఖించారు.

٢٦٥٠ - [ ٥ ] ( متفق عليه ) (٨١٢/٢)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم أَتَى مِنًى فَأَتَى الْجَمْرَةَ فَرَمَاهَا ثُمَّ أَتَى مَنْزِلَهُ بِمِنًى وَنَحَرَ نُسُكَهُ ثُمَّ دَعَا بِالْحَلاَّقِ وَنَاوَلَ الْحَالِقَ شِقَّهِ الْأَيْمَنَ فحلَّقه ثُمَّ دَعَا أَبَا طَلْحَةَ الْأَنْصَارِيَّ فَأَعْطَاهُ إِيَّاهُ ثُمَّ نَاوَلَ الشِّقَّ الْأَيْسَرَ فَقَالَ: "احْلِقْ" فَحَلَقَهُ فَأَعْطَاهُ طَلْحَةَ فَقَالَ: "اقْسِمْهُ بَيْنَ النَّاسِ".

2650. (5) [2/812-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) మినాలో వచ్చిన తర్వాత ముందు జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ వద్దకు వెళ్ళారు. దానికి కంకరరాళ్ళు కొట్టారు. ఆ తరువాత మినాలోని తన నివాస స్థలంలో ఒంటె ఖుర్బానీ ఇచ్చారు. ఆ తరువాత మంగలిని పిలిపించి తన తల వెంట్రుకలను కుడి వైపునుండి గీయ మన్నారు. ఆ మంగలి కుడివైపు గీసాడు. ఆ తరువాత ప్రవక్త (స) అబూ 'తల్'హా అన్సారీని పిలిపించారు. అతను రాగానే గీసిన వెంట్రుకలను అతనికి ఇచ్చారు. ఆ తరువాత ఎడమవైపుతిరిగారు. మంగలిఎడమవైపు ఉన్న వెంట్రు కలను గీసాడు. ప్రవక్త (స) ఆ వెంట్రుకలను కూడా అబూ 'తల్'హాకు ఇచ్చి, 'ఈ వెంట్రు కలను ప్రజల్లో పంచిపెట్టు,' అని అన్నారు.[63] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٥١ - [ ٦ ] ( متفق عليه ) (٨١٣/٢)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كُنْتُ أُطَيِّبُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَبْلَ أَنْ يُحْرِمَ وَيَوْمَ النَّحْرِ قَبْلَ أَنْ يَطُوْفَ بِالْبَيْتِ بِطِيْبٍ فِيْهِ مِسْكٌ.

2651. (6) [2/813-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) కు ఇ'హ్‌రామ్' ధరించటానికి ముందు సువాసన ద్రవ్యాలు రాసేదాన్ని అదే విధంగా ఖుర్‌బానీ రోజు బైతుల్లాహ్ 'తవాఫ్ చేయడానికి ముందు సువాసన ద్రవ్యాలు రాసేదాన్ని. వాటిలో కస్తూరి కూడా ఉండేది. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٥٢ - [ ٧ ] ( صحيح ) (٨١٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَفَاضَ يَوْمَ النَّحْرِ ثُمَّ رَجَعَ فَصَلَّى الظُّهْرَ بِمِنًى. رَوَاهُ مُسْلِمٌ.

2652. (7) [2/813-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్(ర) కథనం: ప్రవక్త (స) జు'ల్ 'హిజ్జహ్ పదవ తేదీన మక్కహ్ లో ప్రవేశించి 'తవాఫె ఇఫా'దహ్ చేసారు. ఆ తరువాత మినా తిరిగి వచ్చి "జుహ్ర్ నమా'జును మినాలోఆచరించారు. (ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٦٥٣ - [ ٨ ] ( لم تتم دراسته ) (٨١٣/٢)

عَنْ عَلِيٍّ وَعَائِشَةَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: نَهَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَنْ تَحْلِقَ الْمَرْأَةُ رَأْسَهَا. رَوَاهُ التِّرْمِذِيُّ.

2653. (8) [2/813-అపరిశోధితం]

'అలీ (ర), 'ఆయి'షహ్ (ర)ల కథనం: ప్రవక్త (స) స్త్రీలను తలగీయించటాన్నుండి వారించారు. (తిర్మిజి')

٢٦٥٤ - [ ٩ ] ( لم تتم دراسته ) (٨١٣/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ عَلَى النِّسَاءِ الْحَلْقُ إِنَّمَا عَلَى النِّسَاءِ التَّقْصِيْرُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ .

2654. (9) [2/813-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్త్రీలు తలవెంట్రుకలు గీయించటం ధర్మసమ్మతం కాదు. వారు తల వెంట్రుకలు కత్తిరించుకుంటే సరిపోతుంది."[64] (తిర్మిజి', అబూ దావూద్, దారమి)

هَذَا الْبَابُ خَالٍ مِّنَ الْفَصْلِ الثَّالِثُ

ఇందులో మూడవ విభాగం లేదు

=====

## ٩- بَابُ فِيْ التَّحْلل بَابٌ فِيْ تَقْدِيْمِ وَتَأْخِيْرِ بَعْضِ الْمَنَاسِكِ

## 9. హజ్ విధులను క్రమం మార్చి ఆచరించవచ్చు

యౌమున్న'హర్‌లో 'అరఫాత్ నుండి తిరిగి వచ్చిన తరువాత మినాలో ముందు రమీ ఆ తరువాత ఖుర్ బానీ, ఆ తరువాత క్షవరం, ఆ తరువాత మక్కహ్‌లో 'తవాఫె ఇఫా'దహ్, ఆ తరువాత మినాలో రాత్రి గడపటం, ప్రవక్త (స) వీటిని ఈ క్రమంలోనే ఆచరించారు. (అబూ దావూద్)

---

63) వివరణ-2650: ఈ 'హదీసు' ద్వారా కుడి వైపునుండి క్షవరం చేయించుకోవటం ప్రవక్త (స) సంప్రదాయం అని తెలిసింది. ఇంకా ప్రవక్త (స) ఆ వెంట్రుకలను శుభసూచకంగా ప్రజల్లో పంచివేసారు. ఆ తరువాత అవి చాలా కాలం వరకు ప్రవక్త (స) అనుచరుల వద్ద ఇతరుల వద్ద ఉండేవి.

64) వివరణ-2654: అంటే హజ్‌లో 10వ తేదన ఖుర్‌బానీ చేసిన తర్వాత పురుషులు తల వెంట్రుకలను గీయిం చాలి లేదా కత్తిరించాలి. స్త్రీలు తల వెంట్రుకలను కత్తిరిం చటం తప్పనిసరి విధి. గీయించటం వారికి తగదు.